# దుర్గమ్మ సన్నిధిలో... విజయ్ దేవరకొండ దంపతులు



విజయ్ దేవరకొండ దంపతులకు జ్ఞాపికను అందిస్తున్న అధికారులు

**-అమ్మవారికి ప్రత్యేక పూజలు..**
**- ఎంపీ కేశినేని చిన్ని, ఆలయ అధికారుల స్వాగతం**

(ఇంద్రకీలాద్రి, ఆంధ్రప్రభ)
విజయవాడ లోని ఇంద్రకీలాద్రిపై కొలువుదీరిన శ్రీ కనకదుర్గమ్మను ప్రముఖ సినీనటులు విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న శనివారం దర్శించుకున్నారు. దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్న వేళ సినీ తారల రాకతో

మిగతా 20లో

ఆంధ్రప్రభ
కృష్ణా । ఎన్‌టీఆర్
ఆదివారం | 18 అక్టోబర్ 2026 | 20 పేజీలు

## ఉమ్మడి జిల్లాలో..
# నామినేషన్ల జోరు..!



ముస్సిపల్ సాధారణ ఎన్నికలు-2026లో భాగంగా ఉమ్మడి కృష్ణా జిల్లాలోని పట్టణ స్థానిక సంస్థల్లో నామినేషన్ల ప్రక్రియ ఊపందుకుంది. రెండో రోజు శనివారం మచిలీపట్నం, నందిగామ, పెడన, జగ్గయ్యపేట, ఉయ్యూరు, తిరువూరు, కొండపల్లి తదితర పురపాలక సంఘాల పరిధిలో అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. ముందుగానే ప్రకటించిన వైఎస్సార్సీపీ అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయగా, కూటమిలోని టీ-డీపీ, జనసేన, బీజేపీ అభ్యర్థులు సైతం నామినేషన్లు వేశారు. ప్రధాన రాజకీయ పార్టీల అభ్యర్థులతోపాటు-స్వతంత్రులు బరిలో నిలిచేందుకు పత్రాలు సమర్పించారు. నామినేషన్ల ప్రక్రియ ముమ్మరంగా సాగుతున్న నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఉండేందుకు ఉభయ జిల్లాల్లో పోలీసులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు.

- ఎన్‌టీఆర్, కృష్ణా బ్యూరో, ఆంధ్రప్రభ



ఎన్‌టీఆర్ జిల్లాలో..



కృష్ణా జిల్లాలో..



విజయవాడలో..

- రెండో రోజు పలు మున్సిపాలిటీల్లో భారీగా దాఖలు
- తిరువూరులో రెండు రోజుల్లో 69 వార్డు నామినేషన్లు
- నందిగామలో 37.. జగ్గయ్యపేటలో 37 నామినేషన్లు
- కొండపల్లిలో రెండో రోజు 16 దాఖలు..
- పెడనలో 25 నామినేషన్లు
- ఉయ్యూరులో 51 నామినేషన్లు
- మచిలీపట్నంలో 129
- విజయవాడలో మొత్తం 265
- నేడు నామినేషన్ల జాతరకు ఆఖరు

4

# అబీదాకే అవకాశం

- మచిలీపట్నం కూటమి మేయర్ అభ్యర్థిగా నిర్ణయం
- నాటకీయ పరిణామాల మధ్య అబీదాకు ఛాన్స్
- గెలుపే లక్ష్యంగా పావులు
- కూటమి శ్రేణుల్లో హర్షాతిరేకాలు
- ముందే చెప్పిన ఆంధ్రప్రభ

14



మేయర్ అభ్యర్థిని అబీదా

## కొండపల్లిలో
# కూటమి జెండా ఎగరేస్తాం..



- మున్సిపాలిటీ మాదే.. 40కి 40 గెలుపే లక్ష్యం
- వైసీపీకి ఓటు- వేస్తే వృధానే
- జనసేనకు 7 బీజేపీ 3 వార్డులు
- అప్పుడు ఇప్పుడు ఎప్పుడూ బీసీలకు టీడీపీనే వెన్నుదన్ను
- కొండపల్లి ని సమగ్రంగా అభివృద్ధి చేస్తున్నాం
- అభివృద్ధికి రూ.96 కోట్లు- కేటాయింపు
- రూ.55 కోట్లతో ఇంటింటికీ తాగునీటి పథకం
- రూ.60 కోట్లతో థర్మల్ కాలుష్య నియంత్రణ పనులు
- త్వరలోనే రహదారులు, డ్రైనేజీల నిర్మాణం
- అందుబాటులోకి వ్యర్థాల నిర్వహణ ప్లాంట్
- ఆంధ్రప్రభ తో ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్

- ఎన్‌టీఆర్‌బ్యూరో, ఆంధ్రప్రభ

# సిరులతల్లి చెంత నాదనీరాజనం..!



- ఇంద్రకీలాద్రిపై మహాలక్ష్మి వైభవం...
- కొండ దిగువన కళార్చనల పరవశం
- హరి కథా గానం.. భక్తి గీతాలు..
- చిన్నారుల శాస్త్రీయ నృత్యాభినయాలు
- ఉదయం నుంచి రాత్రి వరకు ఆధ్యాత్మిక సందడి

**(ఇంద్రకీలాద్రి, ఆంధ్రప్రభ)** :సిరులతల్లి శ్రీ మహాలక్ష్మి దివ్యరూపంలో ఇంద్రకీలాద్రిపై కొలువుదీరగా.. కొండదిగువన గాన, నృత్య, హరికథా ప్రదర్శనలు భక్తులను ఆధ్యాత్మిక తన్మయత్వంలో ముంచెత్తాయి. విజయవాడ శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో జరుగుతున్న దసరా శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా శనివారం శ్రీ కనకదుర్గా నగర్‌లోని కళావేదికపై సాంస్కృతిక కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచి రాత్రి వరకు సాగిన కళార్చనలు భక్తులను అలరించాయి. ఉదయం జి. శేషకుమారి బృందం సమర్పించిన గ్రామీణ తాళం భజనతో కార్యక్రమాలు ప్రారంభ మయ్యాయి. అనంతరం సీహెచ్. శాంతి, వి. లలిత నాగమణి, వి. లక్ష్మి, వి. సత్యవల్లి ఆలపించిన భక్తిగీతాలు, దేవీ అష్టకాలు భక్తులను భక్తిరసంలో ముంచెత్తాయి. మహాలక్ష్మి వైభవాన్ని కీర్తిస్తూ సాగిన గాన ప్రదర్శనలు కళావేదికపై ఆధ్యాత్మిక వాతావరణాన్ని

మిగతా 4లో





## నేటి అలంకరణం
## శ్రీ దుర్గాదేవి

ఆశ్వయుజ శుద్ధ అష్టమి
( దుర్గాష్టమి)
ఆదివారం

14

